క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలో విద్యుత్ లైన్ మెంటెనెన్స్‌లో భాగంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు హౌసింగ్ బోర్డు , సింగన్నగూడెం, టీచర్స్ , స్రిగ్ధకాలనీలు , తుక్కాపూర్ రోడ్డు, నల్లగొండ బైపాస్‌రోడ్డులో కలిగే విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలన్నారు.

ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు

తుర్కపల్లి : మండలంలోని రాంపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ధరావత్ జగన్,మోహన్, నితిన్, రాజశేఖర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

భువనగిరిటౌన్ : సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయడాన్ని ఖండిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్ అసద్ కార్తీక్ మనోజ్ జలీల్ రిజవన్ రాజు మధు, సందీప్ పాల్గొన్నారు.

రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలి

భువనగిరిటౌన్ : రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న సామూహిక నిరసన దీక్ష, వంట వార్పును జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ కార్యవర్గ సభ్యులు వనం రాజు, పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, వల్దాస్ అంజన్న ఉన్నారు.

నిరసన దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి : రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మర్చాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య అన్నారు. గురువారం మండలంలోని ఎర్రంబెల్లి గ్రామంలో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే సామూహిక నిరసన దీక్ష-వంటావార్పు కార్యక్రమానికి సంబంధించిన జ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భూ నిర్వాసితులు రాములు, యాదగిరి, వైకుంఠం, నరసింహ, వెంకటేష్,సురేష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న బోయ రామచంద్రం

చౌటుప్పల్ : పరిశ్రమల్లో స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకే ఉద్యోగాలు ఇవ్వాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోయ రామచంద్రం అన్నారు. స్థానిక రాజీవ్ స్మారక భవనంలో గురువారం జరిగిన ఐఎన్‌టీయూసీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శామకూర రాజయ్య, బ్లాక్ అధ్యక్షుడు కంచర్ల జంగయ్య, నాయకులు శ్రీనివాస్, గణేష్‌కుమార్, యాదగిరి, రవీందర్‌రెడ్డి, బుచ్చిరాములు, ప్రభాకర్ పాల్గొన్నారు.

గణితంపై భయం వీడాలి

రామన్నపేట : గణితంపై భయం వీడాలని తెలుగు విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ చంద్రయ్య అన్నారు. గురువారం మునిపంపుల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఫన్ మ్యాథ్స్, స్పీడ్ మ్యాథ్స్, బేసిక్ ఈజీ మ్యాథ్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దొడ్డిస్వామి ఉపాధ్యాయులు అబ్దుల్ ఖరీం, రమేష్, తిరుమల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్, మంజుల, త్రివేణిప్రసాద్, మంజుల, సరోజ, హరికిషన్, గణేష్ పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి నిర్మూలనకు కృషిచేయాలి

రాజాపేట : కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషిచేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ మోసెస్ రాజ్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ రాములు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో కుష్ఠువ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, వైద్యులు పీ అనిత, కే మాధవి, ఏ రమేష్ నాయక్, పీహెచ్ఎన్ ప్రేమలత, ఎంపీహెచ్ఎస్ విజయలక్ష్మి, ఎంపీహెచ్ఏ ఉపేందర్, అనిత పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణం నుంచి పాతగుట్టకు వరకు 40 ఫీట్ల రోడ్డు వేయాలని కోరుతూ పాతగుట్ట రోడ్డు విస్తరణ బాధితుల సంఘం అధ్యక్షులు కోకల రవీందర్, కార్యదర్శి బడుగు మల్లేశం గురువారం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. రోడ్డు విస్తరణలో ఇళ్లు నష్టపోతున్న వారందరికీ నష్టపరిహారం ఇవ్వాలన్నారు.

ఆఖరి మజిలీకి అవస్థలు

- పోచంపల్లిలో అర్ధాంతరంగా నిలిచిన హిందూ శ్మశానవాటిక నిర్మాణ పనులు
- దహన సంస్కారాలు చేసేందుకు ఇబ్బందులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన శ్మశానవాటిక నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో పట్టణంలో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేసేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. మున్సిపల్ కేంద్రంలో 13వేల జనాభా, 4200 గృహాలు ఉన్నాయి. అయితే ఎస్సీతో పాటు ఒకటి రెండు కులాలు తప్పా అందరూ పట్టణంలోని హిందూ శ్మశానవాటిలోనే దహనసంస్కారాలు నిర్వహించేవారు. అయితే గత ప్రభుత్వం మున్సిపల్ కేంద్రంలో ఈ శ్మశానవాటికలో ఆధునిక హంగులతో వైకుంఠధామం నిర్మించేందుకు 2022లో స్పెషల్ ఫండ్స్ కింద కోటి రూపాయల నిధులను మంజూరు చేసింది. దీంతో శ్మశానవాటిక నిర్మాణ పనులు చేపట్టారు. అయితే చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. దీంతో వైకుంఠ ధామం నిర్మాణ పనులు నేటికీ పూర్తి కాలేదు.

అసంపూర్తిగా పనులు..

వైకుంఠధామంలో రెండు బర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లు, రెండు వెయిటింగ్ హాళ్లు, పూజా మండపం, 8 టాయ్‌లెట్లు, కట్టెలు భద్రపరిచే గది, ఆఫీస్ రూమ్, ప్రహరీ, ఫుట్‌పాత్ నిర్మించాలి. గ్రీనరీ, లైట్లు, స్నానాలు చేయడానికి నీటి సౌకర్యం, నల్లాలు ఏర్పాటు చేయాలి. అయితే ఇప్పటి వరకు 40 శాతం పనులే పూర్తయ్యాయి. ఇందులోకట్టెలు భద్రపరిచే గది, బర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లు, వెయింటింగ్ హాలు స్లాబ్ పనులు పూర్తి కాగా ఇంకా 60శాతం పనులు చేయాల్సి ఉంది. రెండేళ్లుగా నిర్మాణ పనులు నిలిచిపోవడంతో వైకుంఠధామం పరిసరాలు కంపచెట్లతో నిండిపోయి అధ్వానంగా మారాయి.



పోచంపల్లి హిందూ శ్మశానవాటిలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు

దహన సంస్కారాలకు తిప్పలు

వైకుంఠధామం పనులు అసంపూర్తిగా ఉండడంతో అక్కడ దహన సంస్కారాలు చేయడం లేదు. దీంతో కొన్ని రోజుల పాటు మార్కండేయ కాలనీ సమీపంలో పర్రె కాలువ వద్ద మెయిన్ రోడ్డు పక్కన దహన సంస్కారాలు చేసేవారు. కానీ అక్కడ భూవివాదం నెలకొనడంతో దహనసంస్కారాలు చేయడం నిలిపివేశారు. దీంతో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేసేందుకు బంధువులు, కుటుంబసభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల వెంట ఉన్న ఖాళీ స్థలాల్లో దహనసంస్కారాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల పలువురు స్థానికులు కలెక్టర్‌ను కలిసి సమస్యను విన్నవించారు. ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శ్మశానవాటిక పనులను పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.కానీ ఇప్పటికీ ఆ పనులు ముందుకు సాగడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే హిందూ శ్మశానవాటిక పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



హిందూ శ్మశానవాటిక నిర్మాణ పనులు రెండేళ్లుగా నిలిచిపోయాయి. ఇటీవల మా బంధువులు చనిపోతే దహనసంస్కారాలు చేయడానికి ఇబ్బందులు పడ్డాం . వాటర్ ట్యాంకుల తెప్పించుకొని స్నానాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. సమస్యను కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్మశానవాటిక నిర్మాణ పనులను పూర్తి చేయించాలని కోరుతున్నాం.

– భోగ నర్సింహ, భూదాన్‌పోచంపల్లి

పనులు పూర్తి చేయిస్తాం



పోచంపల్లి శ్మశానవాటికకు గతంలో ఎస్‌డీఎఫ్ కింద కోటి రూపాయలు మంజూరు కాగా సదరు కాంట్రాక్టర్ 40 శాతం మేర పనులు చేపట్టారు. కాని బిల్లులు రావడం లేదని పనులను నిలిపివేశారు. ఇటీవల మున్సిపాలిటీకి రూ.15 కోట్లు డెవలప్‌మెంట్ ఫండ్స్ వచ్చాయి. ఉన్నతాధికారుల సూచనలను తీసుకుని ఆ ఫండ్స్ నుంచి పనులు చేపట్టే అవకాశం ఉంటే అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తాం.

– అంజన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ హనుమంతరావు

యాదగిరిగుట్ట రూరల్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం మండలంలోని చిన్నకందుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట సామగ్రిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్పెషల్ క్లాస్‌ల వివరాలు తెలుసున్నారు. పదవతరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు సైకిల్ బహుమతిగా ఇస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని పల్లె దవాఖానాను పరిశీలించారు. ఆ ఓపీ రికార్డులను తనిఖీ చేశారు.



చిన్నకందుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో వంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

అదేవిధంగా చిన్నకందుకూరు, పెద్దకందుకూరు, రామాజీపేట గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఆయన వెంట పలువురు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

గోవు ప్రాధాన్యత తెలిసి ఉండాలి

భువనగిరి: విద్యార్థులకు గోవు ప్రాధాన్యత గురించి తెలిసి ఉండాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. గురువారం భువనగిరిలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జిల్లా గోసేవా విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు గోవు–విజ్ఞానం అనే అంశంపై జిల్లా స్థాయి గో విజ్ఞాన పరీక్షలు నిర్వహించారు. సనాతన ధర్మంలో గోవు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంత గోసేవా విభాగం ప్రశిక్షణా ప్రముఖ్ డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, నల్లగొండ విభాగ్ గో ప్రముఖ్ కటకం నామదేవ్, గోసేవా ప్రముఖ్ కాంబోజు మహేందర్, శంకర్, పాండు, కృష్ణయ్య, లక్ష్మణ్, మురళీ, మహేష్, ఉమేష్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఈఓ సత్యనారాయణ

నేడు ఉచిత వైద్యశిబిరం

రాజాపేట : మండలంలోని కుర్రారం గ్రామంలో శుక్రవారం హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు శిబిర నిర్వాహకులు పాకాల కిష్టఫర్, బిట్లు, దీక్షిత్‌పాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

మోత్కూరు : సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ హేమంత్‌కుమార్ అన్నారు. మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సీపీఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. పలు శాఖల అధికారులు, సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.జ్యోతి, ఎంపీడీఓ బాలాజీ, ఎంపీవో పైళ్ల జనార్దన్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంఈఓ గోపాల్‌రెడ్డి, సతీష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గురువారం సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, వైద్యులు సంపత్, కాటం రాజు, సూపర్‌వైజర్లు వరలక్ష్మి, రాణీ, ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీటీచర్లు, ఆశా వర్కర్లకు, ఇతర సిబ్బందికి సీపీఆర్ చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనికరెడ్డి, వైద్యులు పావని, కాటం రాజు తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ హేమంత్‌కుమార్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సీపీఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. వివిధశాఖల అధికారులు, సిబ్బందికి సీపీఆర్ చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ ట్రైనర్ కాటమరాజు, ఎంఈఓ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలి



చౌటుప్పల్ : అభివాదం చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

భువనగిరిటౌన్ : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. గురువారం భువనగిరిలో ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంద్‌కు ఎమ్మార్పీఎస్ మద్దతు ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన రిజర్వేషన్ల వాటాకు మద్దతుగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చే విధంగా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో బందారు రవర్ధన్, దేవేందర్, శంకర్, దాసరి మహేంద్ర, బోయ కిరణ్ కుమాంపాల్గొన్నారు.

బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో..

బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంఘాల ఐక్య వేదిక నాయకులు అన్నారు. గురువారం జిల్లా గ్రంథాలయ ఆవరణలో బీసీ సంఘాల జాక్ ఆధ్వర్యంలో బీసీ బంద్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెరుగు మధు, ఎస్సీ ఎస్టీ నాయకులు ఇటుకల దేవేందర్, దుబ్బ రామకష్ణ మాదిగ, బానోతు భాస్కర్ నాయక్, రాజేష్ నాయక్, పోత్నక్ ప్రమోద్ కుమార్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మాయ కష్ణ, ఇమ్రాన్, శోభన్ బాబు, దేవరకొండ నరసింహ చారి, నరసింహస్వామి ఉన్నారు.

చౌటుప్పల్ : ఈ నెల 18న నిర్వహించనున్న బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కో– కన్వీనర్ చిలకల శ్రీనివాస్‌యాదవ్, బీసీ యువజన సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు వీరమళ్ల కార్తీక్ అన్నారు. పట్టణ కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రిజర్వేషన్లు సాధించాకే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ సమాజం పెద్ద ఎత్తున తరలివచ్చి బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొంగు జంగయ్య, సుర్వి యాదయ్య, ఆదిమూలం శంకర్,సిలువేరు శ్రీనివాస్, శ్రీధర్, సూర్య, శ్యాంప్రసాద్, నాగరాజు, యాదగిరి, సంతోష్, వెంకటేష్, శివప్రసాద్, సైదులు, ఎల్లేష్, పాల్గొన్నారు.

మోత్కూరు : బీసీ రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 18న నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు అన్నారు. గురువారం మోత్కూరులో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు పోచం సోమయ్య, సూదగాని యాదగిరి, అవిలుమల్లు, శ్రీనివాస్, కలిమెల నర్సయ్య, కూరపాటి రాములు, ఎడ్ల నరేష్, డాక్టర్ రఘువర్ధన్‌రావు, బ్రహ్మాచారి, సజ్జనం మనోహర్, సత్యనారాయణ, శ్రీధర్ గౌడ్, విష్ణుమూర్తి, యాదగిరి, ముత్తినేని తిరుమలేష్ పాల్గొన్నారు.

బంద్‌కు బీజేపీ మద్దతు

ఈ నెల 18న నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌కు బీజేపీ మద్దతు ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గూడె మధుసూదన్‌యాదవ్ అన్నారు. గురువారం పాలడుగు గ్రామంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో పాలడుగు గ్రామ శాఖ అధ్యక్షులు ఆక్ల శివప్రసాద్, ముక్కాముల గణేష్, కొంపెల్లి గణేష్, బరిగెల శేఖర్, వెండి రజనీకాంత్, గుణగంటి అలందర్, కందికట్ల అజయ్, ఫంగ శ్రీకాంత్, మచ్చగిరి, శ్యామల నరేందర్, శివ, మధు, నరేష్ పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : బంద్‌కు మద్దతు ప్రకటించి నినాదాలు చేస్తున్న నాయకులు

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొంతం యాకూబ్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. బీసీల బంద్‌కు కేటీఆర్ పూర్తి మద్దతు తెలిపారన్నారు. ఆయన వెంట బీసీ సెల్ అధ్యక్షులు పానుగుల్ల విష్ణు, పట్టణ కార్యదర్శి గజ్జి మల్లేష్, కూరెళ్ల పరమేష్, కూరెళ్ల రమేష్, పొన్నబోయిన మచ్చగిరి ఉన్నారు.

వలిగొండ : బీసీ రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 18న నిర్వహించ తలపెట్టిన బంద్ ఫర్ జస్టిస్ ను జయప్రదం చేయాలని బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్వర్ణకారుల భవనంలో నిర్వహించిన అఖిలపక్ష పార్టీలు ,వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పాశం సత్తిరెడ్డి, సరిగంజి వీరస్వామి, స్వామి, సుక్క శ్రీకాంత్, శీలం స్వామి, దుబ్బ దానయ్య, ఎల్లంకి మహేష్, పల్లెర్ల రామచంద్ర, రాపోలు పవన్ కుమార్, బాలా చారి, బత్తిని భిక్షపతి, దుబ్బ లింగం పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని వినతి

ఆలేరురూరల్ : బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18న బీసీలు నిర్వహించే రాష్ట్ర బంద్‌కు సీపీఐ మద్దతు తెలుపుతుందన్నారు. ఈ కార్యకమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ , మండల అధ్యక్షుడు చౌడబోయిన కనకయ్య, శ్రీనివాస్‌రాజు, బొడ్డు ఆంజనేయులు జానమ్మ, స్వామి, రవి పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : ప్రభుత్వ విప్

ఆత్మకూరు(ఎం): రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని లింగరాజుపల్లి, పల్లెర్ల, కూరెళ్లలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని తూకం వేసిన 48గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బు జమ అవుతాయన్నారు. ఉదయం పల్లెర్ల గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే ఆలేరు నియోజక వర్గం ముందుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీఓ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పాశం పావని, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, తహసీల్దార్ వి. లావణ్య, ఎంపీడీఓ జె. రాములు నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అడ్డగూడూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కంచనపల్లి, అజీంపేట, లక్ష్మీదేవికాల్వ, వెల్దేవి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, డైరెక్టర్లు పోగుల నర్సిరెడ్డి, వీరస్వామి, సీఈఓ వెంకటేశ్వర్లు, నాయకులు ఏలేందర్, జహంగీర్ విష్ణువర్ధన్ రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

భువనగిరి : మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ పరిధిలోని చందుపట్ల, వీరవెల్లి, బండసోమారం, గౌస్‌నగర్, ఎర్రంబెల్లి, బీమలకొండూరు, రామచంద్రాపురం, ముస్త్యాలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం పీఏసీఎస్ చైర్మన్ మండడి లక్ష్మీనర్సింహ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మధుసూదన్‌రెడ్డి, మహేందర్, స్వామి, బాలమ్మ, వెంకటేశ్వర్లు, శంకరయ్య, లక్ష్మీ, సౌజన్య, మల్లారెడ్డి, మానిటరింగ్ ఆఫీసర్ శోభ, సీఈవో నల్లమాస రాములు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పొడిచేడు, అనాజీపురం, దత్తప్పగూడెం గ్రామాల్లో మోత్కూరు రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆ సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు జిట్ట లక్ష్మయ్య, మానిటరింగ్ ఆఫీసర్ శ్యామ్‌కుమార్, సంఘ కార్యదర్శి కొంతం వరలక్ష్మి, సంఘ సిబ్బంది పెండెం నరహరి, షేక్ యాకూబ్, సుంకరబోయిన సందీప్, మామిడి కిషన్, గ్రామ నాయకులు కంచర్ల యాదగిరిరెడ్డి, కన్నెబోయిన సత్తయ్య, రైతులు బండ సైదులు, బండ వెంకయ్య, సైదులు, కాసర్ల రాజేశ్వరి, ఖమ్మంపాటి నర్సయ్య, మారెడ్డి భాస్కర్ రెడ్డి, బీమగాని హరికృష్ణ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



భువనగిరి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనర్సింహ రెడ్డి

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించనున్నట్లు ఏపీఎం యాదయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. పెద్దకొండూర్, చిన్నకొండూర్, గుండ్లబావి, దామెర, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు : ఏసీపీ

యాదగిరిగుట్ట రూరల్: డ్రగ్స్‌కు, మత్తు పదార్థాలకు యువత బానిస కావొద్దని ఏసీపీ శ్రీనివాస్ నాయుడు అన్నారు. గురువారం మండలంలోని మాసాయిపేటలో డ్రగ్స్, సైబర్ నేరాలు, చైన్ స్నాచింగ్, డిజిటల్ అరెస్టులు, సీసీ కెమెరాల విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలియని వ్యక్తులకు ఫోన్ చేస్తే, సమాచారం ఇవ్వొద్దన్నారు. రైతులు తమ బ్యాంకు ఖాతాల సమాచారాన్ని ఎవరికి తెలపొద్దని సూచించారు. డిజిటల్ అరెస్టులు చేస్తామని ఎవరైనా బెదిరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలు ఒంటరిగా వెళ్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ భాస్కర్, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాసాయిపేటలో అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శ్రీనివాస్ నాయుడు

ప్రభుత్వ నిర్ణయం ఉపసంహరించుకోవాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

మోత్కూరు : శ్రీరాంసాగర్ రెండో దశ నిర్మాణానికి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టాలని ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం పలువురు నాయకులు మండలంలోని కొండగడప, బుజిలాపురం మధ్యగల బునాదిగాని కాల్వ వద్ద నిరసన తెలిపారు. భీంరెడ్డి నర్సింహ రెడ్డి పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య, బీఆర్ఎస్ తుంగతుర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జోగునూరి సీతయ్య, నాయకులు బూర్గుల ప్రభాకర్, పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీర పాపయ్య, పోరెళ్ల లక్ష్మణ్, కాంతయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఐసీడీఎస్ సేవలు అభినందనీయం

ఆత్మకూరు(ఎం): గ్రామాల్లో ఐసీడీఎస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, తహసీల్దార్ వి. లావణ్య, ఎంపీడీఓ జె. రాములు నాయక్, సీడీపీఓ జ్యోష్న, వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, సూపర్ వైజర్ వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ఆలేరురూరల్ : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఆలేరు సీడీపీఓ రేఖల స్వరాజ్యం అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్ర – 3లో గురువారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉమారాణి, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, పుష్పలత, అనురాధ, సామిత్రి, శారద, సరిత, నవీన, ఝాన్సిరాణి, ఫాతిమా, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు నివాళి

బొమ్మలరామారం: మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ కోమరాజు కరుణాకర్ ఇటీవల మృతి చెందాడు. గురువారం కరుణాకర్ కుటుంబాన్ని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పరామర్శించి కరుణాకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనారోగ్యంతో బాధపడుతున్న అదే గ్రామానికి చెందిన ర్యాకల వెంకటేష్‌ను మర్యాల గ్రామానికి వడ్లకొండ కర్ణాకర్‌ను పరామర్శించారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

టీచర్ల డిప్యూటేషన్ రద్దుచేయాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన టీచర్ల డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆ గ్రామస్తులు గురువారం ఎంఈఓ ప్రభాకర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంటి రాములు, సిలువేరు శేఖర్, కంటె లింగస్వామి, పి. వెంకటేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

గుండాల : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు చేపట్టిన బంద్‌కు సీపీఐ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చేడె చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమని హరిశ్చంద్ర, సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, దయాకర్‌రెడ్డి, బక్కయ్య, గుర్రం మోహన్ రెడ్డి, వెంకటయ్య, కొమురయ్య, యాదయ్య, శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



బ్యాగులు అందజేస్తున్న దివీస్ ప్రతినిధులు

వలిగొండ : మండలంలోని గోకారం, జాలుకాల్వ, నెమిలకాల్వ, గొల్లేపెల్లి ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు గురువారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో బ్యాగులు, నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నాగేష్, నర్సిరెడ్డి, పావని, జ్యోతి, సుజాత, కృష్ణ వేణి, లింగయ్య, దివీస్ ప్రతినిధులు సాయి కృష్ణ, వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ పర్యవేక్షకులు శరత్ రావత్‌కు స్వాగతం

యాదగిరిగుట్ట: డీసీసీ ఎన్నికల సందర్భంగా గురువారం రాత్రి ఏఐసీసీ పర్యవేక్షకులు శరత్ రావత్ యాదగిరిగుట్టకు వచ్చారు. ఆయనకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డిలు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం ఆయన యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. స్వాగతం పలికిన వారిలో బందారపు భిక్షపతి, గుండపల్లి భరత్‌గౌడ్, సీస మనోహర్, రామ్మూర్తి, చీర శ్రీశైలం, గుండు నర్సింహ తదితరులు ఉన్నారు.